# సంస్కృత భాషా దినోత్సవ నిర్వహణ – కార్యక్రమ నివేదిక

| | | |
|---|---|---|
| కార్యక్రమం పేరు | – | సంస్కృత భాషా దినోత్సవం |
| నిర్వహించిన సందర్భం | – | సంస్కృత భాషా వారోత్సవ వేడుకలు |
| నిర్వహించిన తేది | – | 10-08-2017 |
| కార్యక్రమ నిర్వాహకులు | – | ద్వితీయ భాషల విభాగములు |
| పాల్గొన్న వారు | – | కళాశాల సంస్కృత విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – | కళాశాల ప్రధానోపన్యాసకులు |
| ముఖ్య అతిథి | – | డా॥ పి.పి.వి.డి. నాగ త్రిశూల పాణి, ప్రధానోపన్యాసకులు, యస్.యస్.బి.యన్. స్వయం ప్రతిపత్తి కళాశాల, అనంతపురము |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – | సంస్కృత భాషా విశిష్టతను నేటి యువతకు తెలియజెప్పడం. |

కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో సంస్కృత భాషా వారోత్సవాల సందర్భంగా ద్వితీయ భాషల విభాగముల ఆధ్వర్యంలో సంస్కృత భాషా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి. కళ్యాణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా యస్.యస్.బి.యన్ స్వయం ప్రతిపత్తికళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి.పి.వి.డి. నాగత్రిశూలపాణి గారు వ్యవహరించారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ సంస్కృత భాష గొప్పదనాన్ని, భారతీయ సంస్కృతికి అంతర్వాహినిగా అది నిర్వహిస్తున్న కర్తవ్యాన్ని గుర్తు చేశారు.ముఖ్య అతిథి సంస్కృత భాష గురించి, దాని పుట్టుక, వ్యాకరణ విశేషాలు, ప్రస్తుత సమాజంలో సంస్కృత భాషావశ్యకత అనే అంశాలను గురించి విశ్లేషించారు. సంస్కృత భాష, దాని నిర్మాణము ఆధునిక కంప్యూటర్ సాంకేతిక భాషగా  చాలా బాగా ఇముడుతుందని వివరణాత్మకంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రశ్నావళి, వ్యాస రచన,వక్తృత్వం,కంఠస్థ శ్లోక పఠనం మొ॥ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. వందన సమర్పణ, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ భాషల విభాగాధిపతులు బి. హేమమాలిని, జె.కృష్ణవేణి, కె.కె. వి.శర్మ, ఇతర విభాగాల ఉపన్యాసకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

**కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం**

# సంస్కృత భాషా దినోత్సవ నిర్వహణా చిత్రమాలిక

సంస్కృతోపన్యాసకుల ప్రసంగం



అధ్యక్షోపన్యాసం



ముఖ్య అతిథి ప్రసంగం



విద్యార్థినుల గీతాలాపన



విద్యార్థినుల గీతాలాపన



విద్యార్థినులకు బహుమతుల ప్రదానం



విద్యార్థినులకు బహుమతుల ప్రదానం



అతిథికి సన్మానం



# తెలుగు భాషా దినోత్సవ నిర్వహణ – నివేదిక

| | | |
|---|---|---|
| కార్యక్రమం పేరు | – | భాషా సాంస్కృతిక వేడుకలు |
| నిర్వహించిన సందర్భం | – | తెలుగు భాషా దినోత్సవం |
| నిర్వహించిన తేది | – | 29-08-2017 |
| కార్యక్రమ నిర్వాహకులు | – | ద్వితీయ భాషల విభాగములు మరియు జెన్నె వైష్ణవి భాషా సాహిత్య వేదిక |
| పాలొన్న వారు | – | కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – | కళాశాల ప్రధానోపన్యాసకులు |
| ముఖ్య అతిథులు | – | శ్రీ లజ్‌పతిరాయ్, రెక్టార్, శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం<br>డా॥ జి. ఆంజనేయులు, విశ్రాంత ప్రధానోపన్యాసకులు, ప్రముఖ రచయిత |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – | తెలుగు భాషా సాహిత్యాలపై అవగాహన కలిగించడం, భాష గొప్పదనాన్ని, ప్రత్యేకతను తెలపడం. |

కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 29-08-2017న కళాశాల ద్వితీయ భాషల విభాగాలు, మరియు జెన్నె వైష్ణవి భాషా సాహిత్య వేదికల సంయుక్త ఆధ్వర్యంలో భాషా , సాంస్కృతిక వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానోపన్యాసకులు శ్రీమతి పి. కళ్యాణి గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం రెక్టార్ శ్రీ లజ్‌పతిరాయ్ గారు విచ్చేశారు. ప్రధానవక్తగా విశ్రాంత ప్రధానోపన్యాసకులు, తెలుగు రచయిత, పురస్కార గ్రహీత డా॥ జి. ఆంజనేయులుగారు పాల్గొన్నారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ మన సంస్కృతికి ప్రతిబింబమైన భాషను కాపాడుకోవాలని, అందుకు యువత భాషపై మమకారం పెంచుకోవాలని సందేశం ఇచ్చారు. ముఖ్య అతిథి తెలుగు సాహిత్యాన్ని గురించి, అందులోని ప్రక్రియలు, మహాకవులు, వారి రచనలు మొ॥ విశేషాలను గురించి విద్యార్థినులకు వివరించారు. తెలుగుభాషా సాహిత్యాలను పోటీ పరీక్షలలో అంశంగా ఎంచుకుంటే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. ప్రధానవక్త తెలుగుభాషలోని ప్రత్యేకతలను, భాషా స్వరూపాన్ని గురించి విశ్లేషించారు. అనంతరం అతిథులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు అతిథుల చేతి మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు, పాల్గొన్నవారికి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది. వందన సమర్పణ మరియు జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ద్వితీయ భాషల విభాగాల అధిపతులు శ్రీమతి. బి. హేమమాలిని, కుమారి. జె.కృష్ణవేణి, డా॥ కె. కాశీ విశ్వేశ్వర శర్మ, మరియు ఇతరవిభాగాల అధ్యాపక, అధ్యాపకేతర సభ్యులు, జెన్నె వైష్ణవి భాషాసాహిత్య వేదిక అధ్యక్షుడు ఎ.ఎ.నాగేంద్ర, కళాశాల విద్యార్థినులు పాలు పంచుకొన్నారు. విద్యార్థినులకు మన భాషాసాహిత్యాల విశిష్టతను గురించి, వాటిని పరిరక్షించుకోవలసిన ఆవశ్యకతను గురించి అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రధాన ఉద్దేశ్యం.

**కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం**

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు నిర్వహించిన వివిధ భాషా సాంస్కృతిక పోటీల వివరాలు

*24-08-2017*

*వ్యాస రచన - అంశములు - 1. పండుగలు - విశిష్టత*

*2. తెలుగువారి క్రీడలు - యుద్ధ పద్ధతులు*

*వక్తృత్వము - అంశము - నాకు నచ్చిన కవి*

*26-08-2017*

*రంగవల్లికలు - అంశం - తెలుగు సంస్కృతి*

*చిత్రలేఖనం - అంశం - తెలుగు సంస్కృతి*

*ప్రశ్నావళి (క్విజ్) - అంశం - తెలుగ భాష - సంస్కృతి*

*28-08-2017*

*ఆహార పదార్థాల ప్రదర్శన మరియు అమ్మకం - అంశం - తెలుగు వారి పండుగ వంటలు*

*29-08-2017*

*సంప్రదాయ వేషధారణ - తెలుగు వారి సంస్కృతిని ప్రతిబింబించే వస్త్రధారణ*